

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ, చంద్రకళతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సవరణలో భాగంగా పేర్లు, చిరునామా, ఇతర తప్పుల సవరణకు అందిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. మరణించిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించేందుకు నోటీసులు జారీ చేసి తొలగించాలన్నారు. పంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితా ముఖ్యమని, అర్హులైన వారు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం అనంతరం తుది ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు. ఈ నెల 9, 10 తేదీల్లో ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం ఉంటుందని, అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

జైపూర్ (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కు వినియోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇందారం పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి బీఎల్‌వో లకు, సూపర్ వైజర్లకు సూచనలు చేశారు. ఫారం 6,7,8లు నింపడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓటరు తొలగింపు సమయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. తొలగించడానికి కారణమయ్యే డాక్యుమెంట్లను తీసుకుని అప్‌లోడ్ చేయాలన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. వీఐపీ ఓటర్ల లిస్టును చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 10వ తేదీ వరకు జరిగే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీఎల్‌వోలు బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఫారం 18, 19ని కూడా ఈ రెండు రోజులు ప్రాసెస్ చేయాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ వనజారెడ్డి, ఆర్ఐ తిరుపతి, బీఎల్‌వో సూపర్ వైజర్లు, పంచాయతీ కార్యదర్శి సుమన్‌పాల్గొన్నారు.

భూకబ్జాలపై విచారణ చేయిస్తా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లిలో భూకబ్జాలపై విచారణ చేయిస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడు కూడా ఒక సెంటు ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదన్నారు. అభివృద్ధి చేయడానికి నిరంతరం తాపత్రయ పడుతున్నానన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. భూ కబ్జాల విషయంపై సంబంధిత రెవెన్యూ అధికారులతో విచారణ జరిపిస్తానన్నారు. కబ్జా చేసినట్లు విచారణలో తేలితే చట్ట ప్రకారం చర్యలుంటాయని పేర్కొన్నారు. భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై వెంటనే విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య పాల్గొన్నారు.

శునకాల కళేబరాలు తొలగింపు

- బతికున్న వాటికి డాగ్ క్యాచర్లచే ఆహారం
- ఘటనపై కలెక్టర్ తక్షణ విచారణ
- ఎక్స్‌వేదికగా స్పందించిన మాజీ మంత్రి హరీష్‌రావు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మంచిర్యాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని అండాళమ్మ కాలనీలోగల పశు సంరక్షణ కేంద్రం నుంచి మృతి చెందిన శునకాల కళేబరాలను శుక్రవారం ఉదయం సిబ్బంది తొలగించారు. 'ఈ పాపం ఎవరిది?' శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ పశు సంరక్షణ కేంద్రానికి చేరుకుని డాగ్ క్యాచర్లతో మృతి చెందిన ఎనిమిది శునకాల కళేబరాలను అక్కడి నుంచి తొలగించి ఆస్పత్రి సమీపంలో పూడ్చి పెట్టించారు.



Harish Rao Thanneeru
@BRSHarish
Follow

కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వీధి కుక్కలకు కూడా శాపంగా మారింది.

మంచిర్యాల పశు సంరక్షణ కేంద్రంలో పది రోజులుగా ఆకలితో అలమటించి 8 కుక్కలు ప్రాణాలు కోల్పోగా, మరో 12 కుక్కలు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న దయనీయమైన పరిస్థితి.

మంచిర్యాల మున్సిపాలిటీ ఉంటికి ఆ 20 కుక్కలు కనపడకుండా ఉన్నా వాటి బతుకు అవి బతికేవి. హాయిగా సంచరించేవి.

అధికారుల అలసత్వం మూగజీవుల మౌనరోదనకు కారణమైంది. వరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది.

ఈ ఘటనకు కారణమైన వారి పట్ల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.
@TelanganaCMO
Translate post

ఎక్స్ లో హరీష్‌రావు పోస్ట్ చేసిన ట్వీట్

అనంతరం బతికున్న మిగతా శునకాలకు ఆహారం పెట్టాలని ఆదేశించారు. దీంతో ఉదయమే శునకాలు ఉన్న గదిని శుభ్రం చేసి, వాటికి ఆహారం అందించారు. కుటుంబ నియంత్రణ కోసం శస్త్ర చికిత్స చేసేందుకు తీసుకు వచ్చిన వీధి కుక్కలు ఆలనా పాలన లేక మృత్యువాత పడ్డ సం ఘటనను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. వార్తా కథనం రాష్ట్రంలో సంచలనం రేపింది.

కలెక్టర్ విచారణ..

పశు సంరక్షణ కేంద్రంలో చోటు చేసుకున్న ఘటనపై కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం విచారణకు ఆదేశించారు. ఆస్పత్రి వెటర్నరీ వైద్యుడు కళ్యాణ్‌తో పాటు సంబంధిత అధికారులను పిలిపించారు. కాంట్రాక్టర్ తరుపున కరీంనగర్‌కు చెందిన సాయి అనే సూపర్‌వైజర్‌ను పిలిపించి విచారణ జరిపినట్లు తెలిసింది. ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పశు సంరక్షణ



పశు సంరక్షణ కేంద్రం నుంచి శునకాల కళేబరాలను తొలగిస్తున్న సిబ్బంది

కేంద్రంలో ఉన్న మిగతా శునకాలకు వెంటనే శస్త్ర చికిత్సలు చేసి విడిచి పెట్టాలని కలెక్టర్ వెటర్నరీ వైద్యున్ని ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఎక్స్ వేదికగా హరీష్‌రావు స్పందన

'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమై కథనానికి సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వీధి కుక్కలకు కూడా శాపంగా మారిందని, అధికారుల అలసత్వం మూగజీవుల మౌనరోదనకు కారణమైందని పేర్కొన్నారు.

మిగతా 7వ పేజీలో..

చదువులో రాణిస్తేనే మంచి భవిష్యత్



సదస్సులో మాట్లాడుతున్న అర్పిత మారం రెడ్డి

నస్పూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చదువులో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారం రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బాలల హక్కులు, బాల కార్మికుల చట్టాలు, నేటి సమాజానికి, బాలల అభ్యున్నతికి చేయాల్సిన విధుల గురించి వివరించారు. అర్పిత మారం రెడ్డి మాట్లాడుతూ మంచిగా చదువుకుని రాణిస్తే భవిష్యత్‌తోపాటు దేశాభివృద్ధిలో పురోగతిని సాధించవచ్చన్నారు. ఏదైన న్యాయ సంబంధమైన సమస్య ఎదురైనప్పుడు న్యాయ సహాయం, ఫిర్యాదులకు సంప్రదించాలని సూచించారు. న్యాయ సహాయం, సలహా కావాలంటే 15100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజన సామగ్రి, మరుగుదొడ్లను పరిశీలించారు. కౌన్సిల్ అడ్వకేట్ సందాని, ప్రధానోపాధ్యాయుడు దామోదర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కవ్వాల్‌లో సఫారీ...

- ఆసక్తి చూపుతున్న పర్యాటకులు
- అతిథ్యం ఇస్తున్న సఫారీలు, హరిత రిసార్ట్

7లో



సఫారీ ద్వారా అడవిలోకి వెళ్తున్న పర్యాటకులు

ముగిసిన ఛట్ పూజలు

కన్నుల పండువగా సూర్యభగవానుడికి హారతి

8లో



పూజలు చేస్తున్న భక్తులు

కూరగాయల మార్కెట్ భవనానికి మల్లేష్ పేరు పెట్టాలి

బెల్లంపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కూరగాయల మార్కెట్ భవనానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలని శుక్రవారం సీపీఐ నాయకులు ఎమ్మెల్యే వినోద్‌కు వినతిపత్రం అందించారు. వ్యాపారుల సంక్షేమానికి ఆయన కృషి చేశారని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమీక్షిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాజమౌళి, వెంకటస్వామి, నర్సయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల అస్వస్థతపై విచారణ

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీవో

మంచిర్యాల అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత ఘటనపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా పాఠశాలను సందర్శించారు. విచారణ జరిగిన సమయంలో మీడియాను, ఇతరులను లోనికి అనుమతించలేదు. విచారణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాల నుంచి 12 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని, వారిలో ముగ్గురు వాంతులు చేసుకున్నారని, మిగితా వారు బాగానే ఉన్నారని, అందరూ పాఠశాలలోనే ఉన్నారన్నారు. ఒక విద్యార్థిని ఆసుపత్రిలో అబ్జర్వేషన్‌లో ఉందని తెలిపారు. వారికి పెట్టిన ఆహారం, తాగునీటికి సంబంధించిన రిపోర్టులు కూడా సరిగ్గానే ఉన్నాయని ఆమె తెలిపారు. విద్యార్థినుల అస్వస్థతకు కారణం ఫుడ్ పాయిజన్ అయిఉంటుందా అని ఆమెను ప్రశ్నించగా పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఐటీడీఏ పీవోను కలిసేందుకు విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, కనుకుంట్ల సన్నీగౌడ్, తిరుపతి పాఠశాల వద్దకు చేరుకున్నారు. వారిని లోనికి అనుమతించకపోవడంతో పాఠశాల గేటు ఎదుట నిరసన తెలిపారు. విద్యార్థినుల అస్వస్థతపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విచారణ అనంతరం పీవో బయటకు వచ్చాక ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతున్నారని, అందువల్లనే ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలువుతున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆమెను కోరారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి అస్వస్థత

మంచిర్యాల అర్బన్, (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయికుంట గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మళ్ళీ అస్వస్థతకు గుర య్యారు. ఈ నెల 6న పదో తరగతి విద్యార్థినులు 12 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశార్జ్ అయ్యారు. వారిలో శ్రీలత అనే విద్యార్థినికి విరే చనాలు కావడంతో గురువారం హాస్టల్ వార్డెన్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపా రు.



ఐటీడీఏ పీవో కుష్బూగుప్తాకు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రిలో అబ్జర్వేషన్‌లో ఉంచామని, పూర్తిగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేస్తామన్నారు.

జీసీసీ గోదాంను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

జన్నారం, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జీసీసీ గోదాంలో శుక్రవారం సాయంత్రం ఉట్నూరు ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న బియ్యం, ఇతర సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం రేషన్‌షాపును తనిఖీ చేశారు. జీసీసీ అధికారులు ఉన్నారు.

రెవెన్యూ లీలలు..

- రైతు బతికి ఉండగానే డెత్ సర్టిఫికెట్
- ఇంటి పేరును బట్టి కులేతరులకు విరాసత్
- దళారులు అధికారుల కుమ్మక్కు..
- రూ. 40 లక్షల విలువ గల భూమి పట్టా మార్పిడి
- న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు
- పట్టించుకోని అధికారులు

కాసిపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రైతు బతికి ఉండగానే డెత్ సర్టిఫికెట్ జారీ చేసి ఇంటి పేరు ఆధారంగా విరాసత్ పట్టా చేశారు కాసిపేట మండల రెవెన్యూ అధికారులు. జరిగిన మోసాన్ని గుర్తించిన బాధిత రైతు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, కలెక్టరేట్ ప్రజావాణిలో రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధిత రైతు కుటుంబీకులు తెలిపారు. రూ.40 లక్షలు విలువ చేసే భూమిని పట్టా మార్పిడి చేసిన ఘటన కోమటిచేనులో జరిగింది.

మందమర్రికి చెందిన రొడ్డ మల్లయ్య 1986లో కోమటిచేను శివారు పరిధిలోని సర్వే నెంబరు 186/ఆ/2లో ఎకరం భూమిని కొనుగోలు చేశాడు. భూమిని సాగు చేసుకుంటూ కాసిపేట బ్యాంకులో పంట రుణం సైతం తీసుకున్నాడు. ఇటీవల ధరణి ఆన్‌లైన్ నుంచి రొడ్డ మల్లయ్య పేరు తొల గించి రొడ్డ పద్మ పేరు రావడంతో రైతు మల్లయ్య కంగారు పడ్డాడు. దీంతో మల్లయ్య తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే విరాసత్ కింద నీ కోడలు రొడ్డ పద్మకు బద లాయింపు జరిగిందని చెప్పడంతో రైతు ఆందోళనకు గుర య్యాడు. నా కొడుకులకు పెళ్ళిళ్లే కాలేదు కోడలు ఎక్కడ నుంచి వచ్చిందని అధికారులను ప్రశ్నించాడు. దీంతో అధికా రులు బెల్లంపల్లి మండలం సుబ్బరావుపల్లికి చెందిన రొడ్డ పద్మకు భూమి బదలాయింపు జరిగిందని తెలపడంతో రైతు లబోదిబోమన్నాడు.

భూ బదలాయింపు జరిగింది ఇలా..

బెల్లంపల్లి మండలం సుబ్బరావుపల్లికి చెందిన రొడ్డ



తెలంగాణ ప్రభుత్వము
పట్టాదారు పాసు పుస్తకం
జిల్లా: మంచిర్యాల్
డివిజన్: బెల్లంపల్లి
మండలం: కాసిపేట
గ్రామం: కోమటి చెను
పాస్ బుక్ నెం. : T15100160159
ఖాతా నెం.: 307
1. పట్టాదారు పేరు ఇంటిపేరుతో : రొడ్డ మల్లయ్య
2. తండ్రి / భర్త పేరు : టక్కయ్య
3. స్త్రీ / పురుషుడు : Male
4. చిరునామా : కోమటి చెను
5. కులము : SC
6. ఆధార్ సంఖ్య : XXXXXXXX8854
7. పట్టాదారు సంతకం ఎడమ / కుడి చేతి వేలిముద్ర

మల్లయ్య పట్టా పాస్ బుక్

మల్లయ్య 2019 ఏప్రిల్ 17న మండలంలోని మామిడిగూడకు వెళ్లాడు. అనారోగ్యం బారిన పడిన మల్లయ్య అక్కడే మృతి చెందడంతో మనవడు రొడ్డ సాగర్ 2019 ఏప్రిల్ 20న మామిడిగూడ పంచాయతీ కార్యాలయంలో తాత చనిపోయినట్లు పేరు నమోదు చేయించాడు.

2023 ఫిబ్రవరి 2న డెత్ సర్టిఫికెట్ కావాలని దరఖాస్తు చేసుకోవడంతో కార్యదర్శి సుబ్బరావుపల్లిలో ప్రాథమిక విచారణ చేసి రొడ్డ మల్లయ్య చనిపోయినట్లు ధ్రువీకరిస్తూ సర్టిఫికెట్ జారీ చేశాడు. డెత్ సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసు కుని కొందరు దళారులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రొడ్డ మల్లయ్య ఎకరం భూమిని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రొడ్డ పద్మకు గతేడాది విరాసత్ చేశారు. ఇరువర్గాల అనుమతి లేకపోవడంతో పాటు ఎలాంటి ఫ్యామిలీ సర్టిఫికెట్ లేకుండా విరాసత్ చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. దీనిపై పద్మ పంట రుణం పొందడంతో పాటు రుణమాఫీ కావడం కూడా విశేషం. తహసీల్దార్ భోజన్నను వివరణ కోరగా జరిగిన పొరపాటును సరి చేసి బాధిత రైతు రొడ్డ మల్లయ్యకు న్యాయం చేస్తామన్నారు.



రొడ్డ పద్మకు విరాసత్ చేసిన పట్టా పాస్‌బుక్

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

రొడ్డ మల్లయ్య, బాధిత రైతు



ఆరు నెలలుగా తహసీల్దార్ కార్యాలయంతో పాటు కలెక్టరేట్‌లో రెండు సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాను. అయినా ఎవరు పట్టించు కోవడం లేదు. 38 ఏండ్ల క్రితం కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న నా భూమిని ఎవరో వచ్చి భూమి వారిదని చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రెండు సార్లు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశాను. సింగరేణి పని చేసి పదవీ విరమణ చేసిన నాకు ఈ భూమి ఒక్కటే ఆధారం. అధికారులు స్పందించి నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయాలి.

ఆరు గ్యారంటీలు అమలయ్యేదెప్పుడు..?



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

మందమర్రిటౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారంటీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనంతరం వాటి అమలును విస్మరించిందని, ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు తెలపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకృష్ణ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన జిల్లా పార్టీ మూడో మహాసభలకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు.

అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మహిళ లకు ఉచిత బస్ ప్రయాణం తప్ప ఇతర హామీలు అమలు కాలేదన్నారు. అధికారంలోకి రావడం కోసం అన్ని పార్టీలు హామీలు ఇవ్వడం గెలిచిన తర్వాత మర్చిపోవడం సాధారణ మైందన్నారు. జిల్లాలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గత పాలకులు కాసుల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని అది పగుళ్లుతేలి పనికి రాకుండా పోయిందన్నారు. ఈ ప్రాజెక్టులో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణ వేగవంతం చేయాలన్నారు.

ఈ ప్రాజెక్టు తుమ్మిడిహట్టిలో నిర్మాణం చేస్తే నీటి ఇబ్బందులు ఉండేవి కావని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రజల జీవన విధానంలో ఎలాంటి మార్పులు రావడం లేదన్నారు. కేంద్రం పెట్టుబడి దారులకు పెద్ద పీట వేస్తూ సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పోరాటాలతోనే హక్కులు సాధ్యమవుతాయన్నారు. జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకులు పైళ్ల ఆశయ్య, కనికరం అశోక్, దాసరి రాజేశ్వరి, ఎర్మ పున్నం, సత్యనారా యణ, కమలకుమారి, నర్సింగరావు, దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, బోడెంకి చందు, అశోక్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జైపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణలు పేర్కొన్నారు. శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సన్న రకం వరికి రూ.500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఏపీఎం రాజ్‌కుమార్, వెన్నెల వీవో అధ్యక్షురాలు మద్దుల సునీత, మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీఏ దీపక్‌లు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం 6, 21 వార్డుల్లో, తాళ్ల గురిజాలలో సర్వేను ఆర్డీవో హరికృష్ణ, డీపీవో వెంకటేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ముందు ఇండ్ల సర్వే పూర్తి చేసి ఇండ్లకు స్టిక్కర్లు అతికించాలన్నారు. సర్వే నిర్వహణలో ఏమైన అనుమానాలుంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కుల గణన ప్రారంభం

కాసిపేట, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సర్వే కాసిపేటలో ప్రారంభ మైంది. 75 మంది ఎన్యూమరేటర్లు పనిచేస్తున్నారు. కోమటిచేను, ముత్యంపల్లిలో సర్వేను ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో సప్దర్ అలీ పరిశీ లించారు.

నెల రోజుల్లో మూడు ఆపరేషన్లు

- సోషల్ మీడియాలో వైరల్
- డీఎంహెచ్‌వో ఆదేశంతో ఆస్పత్రి తనిఖీ


ఆసుపత్రిలో విచారణ చేస్తున్న అధికారులు

గర్మిళ్ల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని బెల్లం పల్లి చౌరస్తా సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిని శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. ఆసుపత్రిలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఆమని (42)కి నెల రోజుల వ్యవధిలో మూడు ఆపరేషన్‌లు చేసి ప్రాణాపాయ స్థితికి తీసుకువచ్చారని సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్‌రాజ్ ఆసుపత్రిని తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రత్యేక బృందం సభ్యులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ అశోక్, మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్లు ఆసుపత్రిని సందర్శించి ఆమెకు నిర్వహించిన చికిత్సలకు సంబంధించి కేషీట్‌ను పరిశీలించారు.

- న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన

గత నెల 15న ఆమనికి కడుపు నొప్పిగా ఉందని ఆసుపత్రికి తీసుకురాగా పరిశీలించిన వైద్యులు కడుపులో గడ్డ ఉందని ఆపరే షన్ చేయాలని, అందుకు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని చెప్పడంతో అంగీకరించామని కుటుంబీకులు తెలిపారు. 17న ఆపరేషన్ చేసి గడ్డను తొలగించారని తెలిపారు. అనంతరం కడుపులో రంధ్రాలు అయ్యాయని, మళ్లీ ఆపరేషన్ చేయాలని రూ. 25 వేలు కట్టించుకుని 19న ఆపరేషన్ చేశారని తెలిపారు. ఆ ఒక్క రోజు బాగున్నప్పటికీ మరుసటి రోజు కడుపులో నరాల్లో చీము తయారై ఇన్‌ఫెక్షన్ అయ్యిందని మరో ఆపరేషన్ చేయాలని చెప్పి మూడో ఆపరేషన్ చేశారని తెలిపారు. ఈ నెల 6న కిడ్నీ సమస్య తలెత్తిందని వెంటనే డయాలసిస్ చేయించాలని సమీపంలో ఉన్న కిడ్నీ ఆసుపత్రికి రిఫర్ చేశారని తెలిపారు. దీంతో ఆమెకు డయాలసిస్ చేయించామని అనంతరం మళ్లీ ఆసుపత్రిలో చికిత్సలు అందించారన్నారు. బుధవారం వరకు పరిస్థితి బాగానే ఉందని చెప్పిన వైద్యులు గురువారం పరిస్థితి విషమంగా ఉందని హైద్రాబాద్‌కు తరలించాలని సూచించడంతో తాము భయాందోళనకు గురయ్యామన్నారు. కడుపులో సమస్య అని ఆసుపత్రికి తీసుకువస్తే నెల రోజుల్లో మూడు ఆపరేషన్‌లు చేసి ప్రాణాపాయ స్థితికి తీసుకువచ్చారని, ఆరోగ్యం క్షీణించడానికి ఆసుపత్రి వైద్యులే కారణమని ఆరోపించారు. దీనిపై అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకున్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తాండూర్‌లో శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఆటోలో బోయపల్లి బోర్డు గ్రామానికి చెందిన శ్రీనివాస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కలప దుంగలు పట్టివేత

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): దంతన్‌పల్లి సెక్షన్ ప్రాంతంలోని డోర్లి 2 వద్ద శుక్రవారం తెల్లవారుజామున అటవీశాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 12 కలప దుంగలను పట్టుకున్నారు. జిల్లా అటవీశాఖ అధికారి సమాచారం మేరకు కౌడియన్ మోవాడ్ నుంచి మందమర్రి వైపు వెళ్తున్న కారు (ఏపీ10ఏజీ 6165)లో కలప తరలిస్తుండగా ఆసిఫాబాద్, కెరమెరి, జోడేఘాట్, తిర్యాణి సిబ్బంది తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవిందసింగ్ సర్దార్ తెలిపారు. డోర్లి 2 ప్రాంతంలో కారు ఆపడానికి సిబ్బంది ప్రయత్నించగా కారు వదిలి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకున్నామని చెప్పారు. కారును వెంబడిస్తూ సమాచారం చేరవేస్తున్న బైక్‌పై ఉన్న వ్యక్తి మెట్‌పల్లికి చెందిన కుంసోత్ కృష్ణతో పాటు కారులో ఉన్న సర్వాయిపేటకు చెందిన బానోత్ శంకర్‌ను రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో 12 కలప దుంగలు పట్టుకున్నారని, వాటి విలువ రూ.56,236 ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు మహేందర్, సాయి, విజయ్, బీట్ అధికారులు ప్రకాష్, సాధిక్, వెంకటేష్, స్వప్న సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): వంద పడకల ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్‌లు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బస్సును కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి వైద్య సేవల కోసం రోగులు వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని పలు ఆర్టీసీ బస్సులు కాల్‌టెక్స్ బ్రిడ్జి మీదుగా గంగారాంనగర్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన బస్టాప్ వద్ద బస్సులు నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఆసుపత్రికి రావాలంటే రోగులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కలెక్టర్, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు.

లారీ డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష

గర్మిళ్ల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అజాగ్రత్తగా లారీ నడిపి ఓ వ్యక్తి మృతికి కారణమైన లారీ డ్రైవర్ కిశోర్‌కుమార్ కంగేకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ డిస్ట్రిక్ స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ జడ్జి ఉపనిషద్వాని తీర్పు ఇచ్చినట్లు పట్టణ సీఐ ప్రమోద్‌రావు శుక్రవారం తెలిపారు. 2016 అక్టోబరు 14న భీమిని మండలం రాజారం గ్రామానికి చెందిన దుర్గం చంద్రయ్య ద్విచక్రవాహనంపై భార్యతో కలిసి మంచిర్యాలకు వచ్చాడు. బెల్లంపల్లి చౌరస్తాలో బైక్‌పై వెళ్తుండగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోరా తాలూకా మర్కటోల గ్రామానికి చెందిన కిశోర్‌కుమార్ కంగే లారీని అజాగ్రత్తగా నడుపుకుంటూ వెనుకనుంచి బైక్‌ను ఢీకొట్టాడు. చంద్రయ్య తీవ్ర గాయాలై మృతిచెందగా భార్య లక్ష్మీ తీవ్ర గాయాలపాలైంది. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ అశోక్ కేసు విచారణ చేపట్టి చార్జీషీటు దాఖలు చేశాడు. నిందితున్ని కోర్టులో హాజరు పర్చగా నేరం రుజువు కావడంతో ఏడాది పాటు జైలు శిక్షను విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

వేమనపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి ప్రాణహిత నది పుష్కరఘాట్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు నీల్వాయి ఎస్‌ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పట్టుకున్నామన్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేయడంతో డ్రైవర్ దందెర కిష్టయ్య, యాజమాని కంపెల సత్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

గర్మిళ్ల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ పేర్కొన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో మాట్లాడుతూ మూడేళ్ళుగా స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇవ్వమని చెబుతున్నాయన్నారు. స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

సర్వేను పరిశీలించిన డీఆర్‌డీవో

జన్నారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పొనకల్‌లో కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను శుక్రవారం డీఆర్‌డీవో కిషన్ పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శశికళ , తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి,ఆర్‌ఐ బాల చందర్ తదితరులు ఉన్నారు.

వంతెన నిర్మించారు.. అప్రోచ్ రోడ్డు మరిచారు

- ఎల్కపల్లి-చిన్నసిద్దాపూర్ మధ్య పూర్తికాని పనులు
- రాకపోకలకు వాహనదారుల ఇబ్బందులు

బెజ్జూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): గ్రామాల మధ్య వాగుల అడ్డంకులను తొలగించి రవాణా సదుపాయం కల్పించాలన్న భావనతో ప్రభుత్వం వాగుల పై వంతెనల నిర్మాణం చేపట్టింది. కాగా వంతెనల నిర్మాణంలో చూపిన శ్రద్ధ వంతెనకు ఇరువైపులా అప్రోచ్ పనులపై మాత్రం చూపడం లేదు. దీంతో ఆయాగ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్కపల్లి- చిన్నసిద్దాపూర్ గ్రామాల మధ్య మూడేళ్ల క్రితం రూ.3కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టగా అప్రోచ్ రోడ్డుపనులు మాత్రం పూర్తి చేయలేదు.


చిన్నసిదాపూర్ వంతెన వద్ద పూర్తి చేయని అప్రోచ్ రోడ్డు

మూడేళ్లుగా ఎదురుచూపు..

ఎల్కపల్లి-చిన్నసిద్దాపూర్ గ్రామాల మధ్య వంతెన నిర్మించి మూడేళ్లు కావస్తున్నది. వంతెన లేక ఎన్నో ఏళ్లుగా చిన్నసిద్దాపూర్, పెద్దసిద్దాపూర్ గ్రామాల ప్రజలు వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడేవారు. దీంతో గత ప్రభుత్వ హయాంలో రూ.3కోట్లు వెచ్చించి వంతెన నిర్మించారు. అయితే బ్రిడ్జి కష్టాలు తొలగినా అప్రోచ్‌రోడ్డు పనులు మాత్రం పూర్తి కాలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వంతెనకు ఇరువైపులా మొరంపోసి వదిలే యడంతో వర్షాకాలంలో బురదమయంగా మారి వాహనాలు, ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మూడేళ్లుగా అప్రోచ్‌రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వంతెనకు ఇరువైపులా మొరం పోసి వదిలేయడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు వర్షాకాలంలో బురదమారితే రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

పెంచికలపేట, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ పోగొట్టుకున్న సెల్‌ఫోన్ ను పోలీసులు గుర్తించి ఆమెకు శుక్రవారం అందజేశారు. మండల కేంద్రంలోని వారసంతలో శుక్రవారం అమృత అనే మహిళ తన సెల్‌ఫోన్ పో వడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితురాలికి ఎస్సై కొమురయ్య అందజేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెంచికలపేట, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): గుంట్లపేట్ల ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు, ఉపాధ్యాయులకు, కొండపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా శుక్రవారం ఆయా పాఠశాలల ఆవరణలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, వెంకటాచలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కారకులపై చర్యలు తీసుకోవాలి

వాంకిడి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతకు కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో దాదాపు 60 మందికి పైగా విద్యార్థినులు అస్వస్థతకు గురై ముగ్గురు విద్యార్థులు హైదరాబాద్ నిమ్స్‌లో ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్సలు పొందుతున్నప్పటికీ ఉన్నతాధికారులు బాధ్యులపై నేటి వరకు చర్యలు తీసుకోక పోవడం విచారకరమన్నారు. ఆయన వెంట జయరాజ్, ప్రవీణ్, రాజశేఖర్, ప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న ఆయా సంఘాల నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 50 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటనలో డీడీ, ఏటీడీవో, హెచ్‌ఎం, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి యువజన ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో 15 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఇంతపెద్ద సంఘటన జరిగినప్పటికీ ఉన్నతాధికారులు కానీ రాష్ట్ర కమిషనర్ కానీ స్పందించకపోవడం బాధకరమన్నారు. హాస్టళ్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని దీంతోనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరుగకుండా ఉండాలంటే విచారణ జరిపి వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్‌నార్ రమేశ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దివాకర్, ఉపేందర్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్, టీపీజీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నైతం రాజు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్, అంబేద్కర్ సెంటర్ కమిటీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ దుర్గె, జైభీం సేన జిల్లా కార్యదర్శి రవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కెరమెరి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని, స్పష్టమైన వివరాలు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం కెరమెరిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా చేపట్టిన ఇళ్ల జాబితా రూపకల్పన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభు త్వం చేపట్టిన సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

కెరమెరి: సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం యాన పిప్పి, గోయగాం, ధనోర గ్రామల్లో చేస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు .ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని నేతి నుంచి ఇంటింటికి వెళ్లి వారి వివరాలు సేకరించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ అంజద్‌పాషా, ఎంఈఓ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

చింతలమానేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వేలో అన్ని వివరాలు నమోదు చేయాలని కోరారు.

సిర్పూర్(టి): మండలంలో మూడో రోజు శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్యూమరేట్లు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లను అంటించారు. సర్వేను ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభించాం : కలెక్టర్


పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్‌లో గల కేవీపీ ఆగ్రోటెక్ జిన్నింగ్ మిల్లులో, కొండపల్లిలో గల గౌరీనాథ్ వైట్ గోల్డ్ జిన్నింగ్ మిల్లులో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, జిల్లా మార్కెటింగ్ అధికారి అశోక్ అహ్మద్‌లతో కలిసి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పత్తి పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే సమయంలో నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. పత్తిని ఆరబెట్టి తేమ శా తం 8 నుంచి 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఒక రోజు ముందుగా రైతులు తమ వివరాలను పత్తి కొనుగోలు కేంద్రం వారి వద్ద ధ్రువీకరించుకొని అనంతరం పత్తిని విక్రయించేందుకు తీసుకు రావాలని తెలిపారు. మార్కెట్ కమిటీ పరిధిలోని మిగిలిన జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ప్రక్రియ త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్, సీసీఓలు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

● బ్యాటరీ ట్రై సైకిల్ అందజేత

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గోండ్ రత్న అవార్డు గ్రహీత సిడాం అర్జుకు కలెక్టర్ ఫండ్ నుంచి రూ.50 వేల విలువ గల బ్యాటరీ ట్రై సైకిల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్‌లతో కలిసి అందజేశారు.

దిశ నామినేటెడ్ సభ్యుడిగా పోశం

చెన్నూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీలోని సాయినగర్‌కు చెందిన రాంటెంకి పోచం డిస్ట్రిక్ డెవలప్‌మెంట్ కో ఆర్డినేటర్ మానిటరీ కమిటీ దిశ నామినేటెడ్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మంచిర్యాలలో జరిగిన సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్ పోచంకు శాలువా కప్పిఅభినందించారు.

కులం కాలాన్ని సవరించకుంటే సర్వేకు సహకరించం

కాసిపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో కులం కాలాన్ని సవరించకుంటే సర్వేకు సహకరించమని నేతకాని మహర్ కుల పరిరక్షణ సంఘం నాయకులు శుక్రవారం తహసీల్దార్ భోజన్నకు వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా నాయకులు రాంటెంకి వాసుదేవ్ మాట్లాడుతూ సర్వే పత్రంలోని సీరియల్ నెంబర్ 40లో నేతాని బదులు నేతకానిగా పేరును నమోదు చేయాలన్నారు. లేదంటే సర్వేను బహిష్కరిస్తామన్నారు. కులం కాలంలో నేతకానిగానే నమోదు చేసుకోవాలన్నారు. శేఖర్, దుర్గం సాగర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను తనిఖీ చేసిన డీపీవో

చెన్నూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : అక్కెపల్లి, శివలింగాపూర్ గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను శుక్రవారం డీపీవో వెంకటేశ్వర్‌రావు తనిఖీ చేశారు. సర్వే ఎలా కొనసాగుతుందని పరిశీలించారు. పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, ప్రతీ ఇంటిని సర్వే చేయాలని పేర్కొన్నారు. ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజ్మత్ అలీ, కార్యదర్శి సిరాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

చార్జీషీట్‌లు ఉపసంహరించుకోవాలి

మందమర్రిటౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కేకే 5 గనిపై శుక్రవారం కార్మికులు నిరసన చేపట్టారు. తమకు ఇచ్చిన చార్జీషీట్‌లను ఉపసంహరించుకోవాలని అధికారులతో పాటు కార్మిక సంఘాల నాయకులతో వాగ్వాదానికి దిగారు. విధులు ముగించుకుని పైకి వస్తున్న మోకెనపల్లి లక్ష్మణ్ అనే కార్మికుడు మృతిచెందగా గని ప్రమాదంగా గుర్తించాలని కార్మికులు, కార్మిక నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు పాల్పడిన వారిలో ఆరుగురికి చార్జీషీట్‌లు ఇచ్చారు. పలువురు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ధర్నా చేస్తే ఆరుగురికి మాత్రమే ఇవ్వడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఏరియా జీఎంతో మాట్లాడి పరిష్కరిస్తామని అధికారులు నాయకులకు, కార్మికులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించి విధులకు హాజరయ్యారు.

ఎమ్మెల్యే కుటుంబ వివరాలు సేకరణ

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కుటుంబ వివరాలను అధికారులు తీసుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, తహసీల్దార్ రోహిత్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో రాథోడ్ సుభాష్, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్‌ను శుక్రవారం కొలవార్(మన్నెవార్) సేవా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, కొలవార్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సదాశివ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బ్రహ్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పోచం, ఉపాధ్యక్షుడు బుర్స రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, బుర్స వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'మతం మారితే రిజర్వేషన్లు రద్దు చేయాలి'

బెజ్జూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కొలావార్ కులస్తులు ఇతర మతంలోకి మారితే రిజర్వేషన్లను రద్దు చేయాలని ఆదివాసీ మండల ఉపాధ్యక్షుడు మానెంపల్లి మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి ఆదివాసీ(కొలావార్) కులస్తులు వేరే మతంలోకి మారారని చెప్పారు. కులగణనలో వారికి ఎస్టీ రిజర్వేషన్ వర్తించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకటి, వెంకటేష్, బాపురావు, గణేష్ ఉన్నారు.



బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

రామకృష్ణాపూర్, నవంబర్ 8(ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న ఏజెంట్, ప్రాజెక్టు అధికారి (డీవైజీఎం) గోవిందరావు ఇల్లందు డివిజన్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా శుక్రవారం కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య సన్మానం చేశారు. కార్యక్రమంలో ఓసీ మేనేజర్ సుధీర్ జక్కులవార్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఏజెంట్‌కు సన్మానం

శ్రీరాంపూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆర్‌కే 7 గ్రూపు ఏజెంట్‌గా పనిచేస్తూ ఆర్‌జీ-2 ఏరియా ఎస్‌ఓ టు జీఎంగా పదోన్నతిపై వెళ్తున్న రాముడును శుక్రవారం ఐఎన్‌టీయూసీ ఆర్‌కే న్యూటెక్ గని నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సమావేశాలు ఏర్పాటు చేయాలి

మందమర్రి టౌన్, నవంబర్ 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి స్ట్రక్చరల్ సమావేశాలను ఏర్పాటు చేయాలని శుక్రవారం మందమర్రి జీఎం దేవేందర్‌కు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో నిర్వ హించే సమావేశంలో 15 డిమాండ్లను యాజమాన్యం ముందు ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. సమావేశంలో బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, నాయకులు అక్బర్ అలీ, భీమనా థుని సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ వివరాలు అందజేయాలి


మాట్లాడుతున్న రీజనల్ కమిషనర్ హరి పచౌరి

శ్రీరాంపూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సీఎంపీఎఫ్ వివరాలు అందించాలని రీజనల్ కమిషనర్ హరి పచౌరి కోరారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం సీఎంపీఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పీఎఫ్, పెన్షన్ అదాలత్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ, సింగరేణికి చెందిన పర్మనెంట్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా ప్రాసెస్ చేస్తామని తెలిపారు. జీఎం సూర్య నారాయణ మాట్లాడుతూ, ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్, పెన్షన్, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు త్వరగా అందించాలన్నారు. అన్ని గనులు, విభాగాల అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఇన్‌చార్జి ఎస్‌ఓ టు జీఎం శ్రీధర్ రావు, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు ముష్కె సమ్మయ్య, కందికట్ల వీరభద్రయ్య, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ సిబ్బందికి న్యాయం చేయాలి

శ్రీరాంపూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న మైనింగ్ సిబ్బందికి న్యాయం చేయాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె సురేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కారు. అక్టోబరు 16వ తేదీన సింగరేణివ్యాప్తంగా అన్ని డివిజన్లలో పని చేస్తున్న ఓవర్‌మెన్లకు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా సర్ఫేస్‌లో అవకాశం కల్పించారని, వారికి పోస్టింగ్ ఆర్డర్లు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

శ్రీరాంపూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి అన్నారు. ఎస్‌ఆర్‌పీ 3 గనిలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తాము ఎల్లప్పుడు కార్మికుల పక్షాన నిలుస్తున్నామని గుర్తు చేశారు. తమ యూనియన్ విధానాలను కార్మికులు హర్షిస్తున్నారని తెలిపారు. అనంతరం 19 మంది కార్మికులు బీఎంఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రాగం రాజేందర్, జాయింట్ సెక్రటరీ భూంపెల్లి రమేష్, పిట్ కార్యదర్శి కాంపల్లి తిరుపతి, కోశాధికారి గూడ శ్రీకాంత్, పిట్ కార్యదర్శులు మహేందర్, రామకృష్ణ, ఓదెలు, రాజేందర్, విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శునకాల కళేబరాలు తొలగింపు

5వ పేజీ తరువాయి

ఈ ఘటనకు కారణమైన వారిపట్ల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టర్‌పైనా చర్యలు...?

సరైన వసతులు, సిబ్బంది లేకుండానే శునకాలకు శస్త్ర చికిత్స కోసం తీసుకొచ్చి, వాటి ప్రాణాలు పోవడానికి కారణమైన హైద్రాబాద్‌కు చెందిన ఎనిమిల్ వెల్ఫేర్ సొసైటీ ఏజెన్సీపైనా చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది. మూగజీవాల మరణానికి కారణమైన సదరు కాంట్రా క్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టడంతోపాటు కేసులు నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిసింది.

సిబ్బంది భవితవ్యం ప్రశ్నార్థకం

ఆస్పత్రి ప్రారంభమైనప్పటి నుంచి శునకాల ఆలనా పాలనా చూసిన సిబ్బందిని కాంట్రాక్టరు ఉద్యోగాల్లో నుంచి తొలగించడంతో వారి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఆస్పత్రిలో ఒక వెటర్నరీ డాక్టర్‌తోపాటు ఇద్దరు వెటర్నరీ అసిస్టెంట్లు, ఒక వాచ్‌మన్, శునకాలకు ఆహారం వండి పెట్టేందుకు కుక్, హెల్పర్ విధులు నిర్వహిస్తున్నారు. వారందరికీ సెప్టెంబరు, అక్టోబరు రెండు నెలల వేతనాలు రావాల్సి ఉంది. వారిని ఇప్పటికే ఉద్యోగాల్లో నుంచి తొలగించినందున కనీసం తమకు రావాల్సిన వేతన బకాయిలనైనా చెల్లించాలని సిబ్బంది వేడుకుంటున్నారు. అధికారులు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకుండా నిలిపివేసి, తమ సమస్య పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సస్పెన్షన్ ఆర్డర్ సరైంది కాదు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురవడం, తప్పు లేకున్నా సస్పెన్షన్ ఆర్డర్ ఇవ్వడం సరైంది కాదని డీటీడీవో గంగారాం అన్నారు. ఈనెల 6న విధులపై తాను ఉట్నూరులో ఉండగా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిసిందని, వెంటనే వారిని ఆసుపత్రికి తరలించాలని అధికారులకు సూచించానన్నారు. తనను సస్పెండ్ చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఇలాంటి సంఘటన జరిగినప్పటికి అక్కడ సస్పెన్షన్ ఆర్డర్ ఇవ్వలేదని, తనకు ఇక్కడ ఇవ్వడం ఏమిటని అభ్యంతరం వ్యక్తం చేశారు. బాలికల ఆరోగ్యం బాగుందని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. సస్పెన్షన్‌పై ఉన్నతాదికారులు పునరాలోచించాలన్నారు.

వార్డెన్‌లను తొలగించాలి

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): వాంకిడిలోని ఆశ్రమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వార్డెన్‌లు శ్రీనివాస్, లక్ష్మీరాజ్‌లను విధుల నుంచి తొలగతించాలని విద్యార్థి సంఘాల నాయకులు ఐటీడీవో పీవోకు వినతిపత్రం ఇచ్చారు. పీవో హాస్టల్‌లో విచారణ చేయిస్తున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు శ్రీకాంత్, సన్నిగౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

బెల్లంపల్లిరూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ శుక్రవారం తెలిపారు. హర్షం, అభిలాష్‌లు మెరుగైన ప్రతిభ కనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్, వామన్‌లు అభినందించారు.

కవ్వాల్‌లో సఫారీ..

● ఆసక్తి చూపుతున్న పర్యాటకులు ● ఆతిథ్యం ఇస్తున్న సఫారీలు, హరిత రిసార్ట్


సఫారీ ద్వారా అడవిలోకి వెళ్తున్న పర్యాటకులు

కవ్వాల అభయారణ్యం

జన్నారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్ జోన్... పచ్చని చెట్లు... రహదారికి ఇరువైపులా కనువిందు చేసే పచ్చని వనం.. ఉంటే జల జల పారే సెలయేళ్లు.. మరో పక్క పరుగులు తీసే వన్య ప్రాణులు గుర్తుకు వస్తాయి. కవ్వాల అభయారణ్యంలో అటవీ గుండా సుమారు 60 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి ఉంది. ఈ రహదారి గుండా వెళ్లేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారు. శీతాకాలంలో ఉదయం మంచు కురుస్తుంటే మరో పక్క దట్టమైన అటవీ ప్రాంతాన్ని చీల్చుకుంటూ సూర్య కిరణాలు అబ్బురపరుస్తాయి. అడవి గుండా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, నిర్మల్ జిల్లా పాండువాపూర్, మంచిర్యాల జిల్లా తపాలపూర్‌ల వద్ద ఉన్న అటవీ చెక్‌పోస్టుల నుంచి ప్రవేశించగానే ఎటు చూసినా కవ్వాల అటవీ ప్రాంతం గురించి వివరించే ఆనవాళ్లు సూచిక బోర్డులు ఆకర్షిస్తుంటాయి. అడవి గుండా వెళ్తుండగా ఆ అనుభూతిని ఆస్వాదించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా పక్క రాష్ట్రాలు, దేశ విదేశాల నుంచి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల కాలంలో అటవీశాఖ అధికారులు ఏకో టూరిజం ఆధ్వర్యంలో కవ్వాల టైగర్ జోన్‌లో ప్రత్యేక ఆకర్షణలను అటవీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

● ఆకర్షిస్తున్న కడెం నారాయణ ప్రాజెక్టు

కవ్వాల అభయారణ్యం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తరించి ఉండడంతో పర్యాటకులు కవ్వాలను వీక్షించిన అనంతరం పక్కనే ఉన్న నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణ ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రాజెక్టుకు వెళ్లే రహదారి పూర్తి అటవీ ప్రాంతంలో ఐలవ్యూ కవ్వాల బోర్డులతో ఉండడంతో పర్యాటకులు తరలి వెళ్తున్నారు. ప్రాజెక్టులో ప్రత్యేక బోటింగ్, హరిత రిసార్టు ఉండడంతో సహ్యాద్రి కొండల మధ్య ఉన్న ప్రాజెక్టును తిలకించేందుకు బోటింగ్‌లో షికారు చేస్తున్నారు. దీంతో పర్యాటకుల సందడి ఎక్కువైంది.

● ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధంగా ఉన్న హరిత రిసార్ట్

కవ్వాల టైగర్ జోన్‌ను వీక్షించేందుకు వచ్చే పర్యాటకుల కోసం హరిత రిసార్ట్, ప్రైవేటు రిసార్ట్స్ అందుబాటులో ఉన్నాయి. దీంతో పర్యాటకులు ముందుగానే టీఎస్ హరితరిసార్ట్స్‌కామ్‌ద్వారా గదులను (కాటేజీ)లను బుక్ చేసుకుని వస్తుం టారు. వచ్చిన పర్యాటకులకు ఇక్కడి ఏటో టూరి జం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేస్తారు. పర్యాటకు లు అటవీ ప్రాంతంలో నిద్రపోయామన్న అనుభూతి పొందుతారు.

● అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి

పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నందున వారు మరిన్ని సందర్శన ప్రాంతాలను చూసేందుకు అటవీ అధికారులు అభివృద్ధి చర్యలు చేపడుతున్నారు. వాహనాలు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాహనాలు వెళ్లే దారిని నిర్మించడంతోపాటు అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో జంతువులను వీక్షించే ప్రదేశా, కూర్చునేందుకు మంచెలు ఏర్పాటు చేశారు. దీంతో పర్యాటకులు అటవీ ప్రాంతంలో సేద తీరుతున్నారు.

● అడవిలో తిరిగేందుకు సఫారీలు సిద్ధం

పర్యాటకులు అడవిని వీక్షించేందుకు ఏకో టూరిజం, అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సఫారీలను ఏర్పాటు చేశారు. ఓపెన్‌టాప్ ఉండే జీబుల్లో ఒక్కొక్కరికి రూ.300 చొప్పున తీసుకుని అనుమతిస్తారు. గోండుగూడ గేటు ద్వారా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి గోండు గూడెం, కల్ప కుంట, మైసమ్మ కుంట వద్ద ఉండే పక్షులను వీక్షించడం, పరుగులు తీసే దుప్పులు, జింకలు, కుందేళ్లు, నెమళ్ళు, ఎలుగు బంట్లను వీక్షించవచ్చు. సఫారీల్లో ఉదయం 6 గంటలకే అటవీ ప్రాంతంలోకి తీసుకు వెళ్లడంతో ఓ పక్క మంచు, అటవీ అందాలు, వన్య ప్రాణుల చప్పుళ్లను వీక్షించవచ్చు. ఇవి పర్యాటకులకు ఎంతో అనుభూతినిస్తాయి. అలాగే ఇందన్‌పల్లి రేంజ్‌లోని మైస మ్మకుంట, బైసన్‌కుంటలను చూసేందుకు పర్యాట కులు ఆసక్తి చూపుతారు.



కవ్వాల టైగర్ జోన్



గోండుగూడ ముఖద్వార గేట్

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గర్మిళ్ల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని ఏసీసీ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శనివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వేణుగోపాల్, ఏఈ శ్రావణ్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ ఏరియా, జన్మభూమి నగర్, జాఫర్‌నగర్, ఇస్లాంపుర, హనుమాన్‌నగర్, రాళ్లపేట, గౌతమినగర్, లక్ష్మీనగర్,వికాస్‌నగర్, మారుతినగర్,హైటెక్ సిటీ, సుభాష్‌నగర్, శ్రీనివాసగార్డెన్, గ్రీన్ సిటీ,అండాలమ్మ కాలనీ, ఒడ్డెర కాలనీల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

నస్పూర్, (ఆంధ్రజ్యోతి): నస్పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. నస్పూర్, తీగల్‌పహడ్, పునరావాస కాలనీలు, తొళ్లవాగు ఏరియా, టీఎన్ జీవో కాలనీ, తదితర కాలనీల్లో అంతరాయం ఉంటుందన్నారు.

కన్నెపల్లి, (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి, నాయకునిపేట సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ రాయనర్సు ఒక ప్రకటనలో తెలిపారు.

తాండూర్, (ఆంధ్రజ్యోతి): తాండూర్, రేచిని సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి): నీల్వాయి సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ దీక్షిత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చెన్నూరు(కోటపల్లి), (ఆంధ్రజ్యోతి): కోటపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): కాల్‌టెక్స్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. బార్‌ఏరియా, కన్నాల బస్తీ, పోస్టాఫీసు బస్తీ, రగడంబాల బస్తీ, అశోక్‌నగర్,గ్రౌండ్ బస్తీ, పెద్దనపల్లి, కాల్‌టెక్స్, గాంధీనగర్, గంగారాంనగర్, టేకుల బస్తీల్లో ఏరియాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

జాతీయ గణిత సదస్సుకు ఉపాధ్యాయుడి ఎంపిక


సంతోష్

కాసిపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయ గణిత సదస్సుకు కాసిపేట జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు కాసం సంతోష్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సాంబమూర్తి శుక్రవారం తెలిపారు. తక్కువ ఖర్చుతో గణిత ప్రయోగశాల కార్యక్రమాల ద్వారా సెకండరీ స్థాయి విద్యార్థులకు జామితి అభ్యాసన ప్రగతిపై ప్రభావం అనే పరిశోధన వ్యాసం ద్వారా సంతోష్ జాతీయ గణిత సదస్సుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సదస్సు డిసెంబరు 21, 22 తేదీల్లో న్యూఢిల్లీలో జరుగుతుందన్నారు. సంతోష్ ఎంపిక కావడంతో ఆయనను డీఈవో యాదయ్య, విద్యా పర్యవేక్షణ అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఎంఈవో వెంకటేశ్వర స్వామిలు అభినందించారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క్యాంపు కార్యాలయం, పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్‌ల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపీ మాట్లాడుతూ పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభు త్వం లక్షల కోట్ల రూపాయలను అప్పులు చేసింది కానీ అభివృద్ధి చేయలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నార న్నారు.

మందమర్రి టౌన్, (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కేక్‌కట్ చేశారు. సుదర్శన్, నోముల ఉపేందర్ గౌడ్, గుడ్ల రమేష్, లక్ష్మణ్, గడ్డం రజని, పాల్గొన్నారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేకే 5, ఏరియా స్టోర్, కేకే ఓసీ, సివిల్ డిపార్టుమెంట్‌లలో కేక్ కట్‌చేశారు. కేకే 5 గనిపై ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య కేక్ కట్ చేశారు. సూర్యనారాయణ, సదయ్య పాల్గొన్నారు. బిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. వెంకటేశ్వర్లు, సిరికొండ నవీన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, (ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపూర్ ఏరియా సీహెచ్‌పీలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పిట్ సెక్రెటరీ శనిగారపు రామన్న, మహంకాళి శ్రీనివాస్, బత్తుల వేణు, మధు, ప్రవీణ్, పాల్గొన్నారు.

తాండూర్, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను తాండూర్‌లో నాయకులు నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఎండీ ఈసా, సిరంగి శంకర్, మాసాడి తిరుపతి, శంకర్‌గౌడ్, మొండి, పోశం పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి బర్త్‌డేను ఐఎన్టీయూసీ కార్యదర్శి సీలం చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయిదృష్టి అంధుల పాఠశాలలో విద్యార్థులు, వృద్ధులకు అన్నదానం చేశారు.

కాసిపేట, (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో నిర్వహించారు. కాసిపేట 1, 2 గనులపై ఐఎన్‌టీయూసీ నాయకులు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు.

భీమిని, (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. నర్సింగరావు, గాధం లక్ష్మీనారాయణ, రాంమాంజనేయులు, నాయకులు తదితరులు పాలొత్గన్నారు.

నెన్నెల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పాఠశాలలు, హస్టళ్లలో మిఠాయిలు పంచిపెట్టారు. నోటుబుక్కులు, పలకలు అందజేశారు. గట్టు మల్లేష్, హరీష్‌గౌడ్, తోట శ్రీనివాస్, గురునాదం మల్లాగౌడ్, చెన్నోజు శంకరయ్య, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్, (ఆంధ్రజ్యోతి): పొన్నారం ప్రభుత్వ పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. నాయకులు గందెం రాంచందర్,ఒడ్నాల కొమురయ్యలు విద్యార్థులకు పండ్లు, నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.

మంచిర్యాల అర్బన్, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐబీ ప్రాంతంలో కేక్‌ను కట్ చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ,ఎమ్మెల్యే, హైదరాబాద్‌లో సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

మంచిర్యాల, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో సీఎం నివాసానికి వెళ్లిన శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడా సమాచారం

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక


హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీ

దండేపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, 17 విభాగంలో రాష్ట్రస్థాయి కుస్తీ, హ్యాండ్‌బాల్ పోటీలకు కన్నెపల్లి మదర్‌థెరిసా పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అనూప్ జార్జ్, మేనేజర్ షైన్, కరస్పాండెంట్ లింటో, పీఈటీ సుద్దాల దీపిక తెలిపారు. ఈనెల 5న ఆదిలాబాద్ ప్రియదర్శిని స్టేడియంలో జరిగిన కుస్తీ బాలుర విభాగంలో తిరుమలేశ (8వ తరగతి), ఎండి యునోస్ (10వ తరగతి), హ్యాండ్‌బాల్ అండర్ 14లో లెనిన్, హరిశంకర్, గౌతమ్, లక్ష్మీప్రస న్నలు ఎంపికయ్యారన్నారు. ఈనెల 8 నుంచి 10 వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మినీ స్టేడియంలో హ్యాండ్‌బాల్, హైదరాబాద్‌లో జరగనున్న కుస్తీ పోటీలలో పాల్గొంటారని వారు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో అభినందించారు.

వాలీబాల్ జోనల్ స్థాయికి విద్యార్థి ఎంపిక

నస్పూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో తొమ్మిద తరగతి చదువుతున్న విద్యార్థి శాతం అభిరామ్ వాలీబాల్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అభిరామ్‌ను శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. దామోదర్‌రావు, టోర్నమెంట్ ఆర్గనైజర్ రోజా వరకుమారి, కార్యదర్శి పని రాజా, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ నెల 6న తాళ్ళపేట్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి జోనల్‌కు ఎంపికయ్యాడు. 11న తాళ్ళపేట్‌లోనే జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలో పాల్గొననున్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ శశిధర్‌రెడ్డి


మందమర్రిటౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో ఆరోగ్యంగా ఉంటారని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మందమర్రిలోని తవక్కల్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి సీఐ అతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని ఖోఖో, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, (ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తవక్కల్ పాఠశాలలో స్పోర్ట్స్ వీక్ ఉత్సవాలను ప్రారంభించారు. ఎస్సై రాజశేఖర్ పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. తవక్కల్ పాఠశాలల చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు

భీమారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలో 9, 10 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని తహసీల్దార్ సదానందం శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

గూడెంలో వైభవంగా దత్తాత్రేయ హోమం


గూడెం సాయిబాబా ఆలయంలో అష్టోత్తర శత కలశాభిషేకం


దండేపల్లి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): గూడెం సాయి బాబా ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని అష్టోత్తర శత కలశాభిషేకం, దత్తాత్రేయ హోమం వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు చక్రవర్తుల పురు షోత్తమచార్యుల ఆధ్వర్యంలో వేదపండితులు సంతోష్ శర్మ, ఆలయ పూజారి హెమరాజ్ త్రిపాటి ప్రత్యేక పూజ కార్యక్రమాలను జరిపించారు. సాయిబాబా విగ్రహానికి పంచామృతభిషేకంను నిర్వహించారు. దేవస్థానం ఆధ్వ ర్యంలో స్వామి వారి తీర్థ ప్రసాదంతో పాటు అన్నదానం నిర్వహించారు. శ్రీదత్తాత పీఠం ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సత్యదేవుడి ఆలయంలో రద్దీ

గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవా రం భక్తుల రద్దీ నెలకొంది.. ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. గోదావరి స్నానాలు ఆచరించి నదిలో కార్తీక దీపాలు వదిలారు. అనంతరం సత్యదేవున్ని దర్శించుకొని స్వామి వ్రతాలను ఆచరించారు. ఆలయంలోని రావి చెట్టు, ప్రధానాలయం ఎదుట గల ధ్వజస్తంభం వద్ద ఉసిరి కాయలతో కార్తీక దీపాలు వెలిగించారు.


స్వామి ప్రధానాలయం వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డీవో



ఆర్డీవోకు పూల మొక్క అందిస్తున్న తహసీల్దార్

హాజీపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిను గూడూరు శ్రీనివాసరావు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు తహసీల్దార్ శ్రీనివాస్‌రావుదేశ్‌పాండే పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. నాయబ్ తహసీల్దార్ హరిత, గిర్దావర్ యేసయ్య తదితరులు పాల్గొన్నారు.



- గంజాయి విక్రయాలను అడ్డుకునేందుకు చర్యలు
- ఆన్‌లైన్ మట్కా, పేకాట స్థావరాలపై నిఘా
- యువత వ్యసనాల బారిన పడొద్దని సూచన



అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నజర్

కాగజ్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గంజాయి, మట్కా, పేకాట స్థావరాలపై పోలీసులు దృష్టి సారించారు. యువత మట్కా, పేకాటతో డబ్బులు పోగొట్టుకుని కుటుంబాలకు ఇబ్బందులు కలిగిస్తు న్నారనే ఫిర్యాదుల మేరకు పోలీసులు వీటిని నియంత్రిం చేందుకు నిఘా పటిష్టం చేశారు. పది రోజులుగా గతంలో మట్కా నిర్వహించిన పది మందిని కాగజ్‌నగర్ తహసీల్దార్ కిరణ్ ఎదుట బైండోవర్ చేశారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా గంజాయి, పేకాట జోరుగా సాగుతుందన్న సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నారు.

మహారాష్ట్ర కేంద్రంగా..

మహారాష్ట్ర కేంద్రంగా మట్కా వ్యాపారాన్ని జిల్లాలో పలువురు కొనసాగిస్తున్నారు. ఈ ఆటలో సింగిల్, జోడి, పన్నెలా, హాఫ్‌సాంగం, ఫుల్ సంగం తదితర గేమ్స్‌తో ఆటలు ఆడిస్తారు. ఇందులో ఒకే అంకెమీద డబ్బులు పెడితే రెట్టింపు చెల్లిస్తామని చెబుతూ దోపిడీకి పాల్పడుతు న్నారు. కూలీలు, యువకులు, చిరువ్యాపారులు దీని కోసం డబ్బులు వెచ్చిస్తూ నష్టపోతున్నారు. కాగా జిల్లాలో వివిధ చోట్ల పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నట్లు భావించిన పోలీసులు ఆయా ప్రాంతాల్లో నిఘాను పెంచేశారు. జిల్లాలో పేకాట ఎక్కడెక్కడా ఆడుతున్నారు..? స్థావరాలపై పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్సు సిబ్బందితో దాడులు చేయించి కేసులు నమోదు చేస్తున్నారు.

వాంకిడి చెక్ పోస్టు వద్ద..

వాంకి డి అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద భారీగా గంజాయిని గత నెల 31న పోలీసులు పట్టుకున్నారు. రాజమండ్రి నుంచి మధ్యప్రదేశ్‌కు కంటైనర్‌లో తరలిస్తున్న 290 కిలోల గంజాయిని పట్టుకున్నారు. జిల్లాలో భారీ మొత్తంలో పట్టుకున్న గంజాయి పట్టుబడడం చర్చనీ యాంశమైంది. గంజాయి విలువ రూ.72.50లక్షల ఉంటుందని జిల్లా ఎస్పీ ప్రకటించారు.ఈ కేసులో లారీ కంటైనర్, డ్రైవర్ బల్వీర్ సింగ్‌పై కేసు నమోదు చేశారు.

యువత వ్యసనాల బారిన పడొద్దు..

- రామానుజం, డీఎస్పీ కాగజ్‌నగర్



యువత వ్యసనాల బారిన పడొద్దు. గంజాయి, పేకాట, మట్కా ఆటలు ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దు. జిల్లాలో అక్రమ దందాలు చేసే వారిని ఉపేక్షించేది లేదు. గతంలో మాట్కా ఆడిన వారిపై నిఘా పెట్టాం. ఇప్పటికి 10మందిని బైండోవర్ చేశాం.

ముగిసిన ఛట్ పూజలు



నీటి కొలనులో పూజలు చేస్తున్న భక్తులు

కాగజ్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం ఛట్ పూజలు ముగిశాయి. శుక్రవారం ఉదయం నుంచి ఎస్పీఎం నీటి కొలనులో ఉత్తర భారతీయ మహిళలు వేకువ జామునుంచే సూర్యభగవానుడికి ఆరాధిస్తూ పూజలు చేశారు. సూర్యోదయం కాగానే సూర్యభగవానుడికి హారతి కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్పీఎం యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. జడ్పీ మాజీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావుతో పాటు ఆయన సతీమణి సందర్శించుకున్నారు.పట్టణ ఎస్‌హెచ్ఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో వివిధ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నామని జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏవీ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ అసిస్టెంట్-1, స్టెనో/టైపిస్ట్-1, రికార్డు అసిస్టెంట్-1 పోస్టులను భర్తీ చేయనున్నామని పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లా న్యాయ సేవా సదన్, జిల్లా న్యాయం స్థానం, కుమురం భీం జిల్లా పేరిట దరఖాస్తులు రిజిస్టర్/పోస్టు/కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలని సూచించారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే పోస్టు వివరాలు కవర్‌పై తప్పనిసరిగా రాయాలని తెలిపారు. డిసెంబరు 8వ తేది ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయం స్థానం భవన సముదాయంలో రాత పరీక్ష ఉంటుందని తెలిపారు.

భోజనంలో మెనూ పాటించాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పెట్టే భోజనంలో మెనూ పాటించాలని ఎంఈవో సుభాష్ అన్నారు. విద్యార్థుల ప్రతిభను తెలుసుకునేందుకు జాతీయస్థాయిలో డిసెంబరు 4న నిర్వహించే నాస్ కి సంబంధించిన మాక్ టెస్ట్‌ను శుక్రవారం ఎంఈవో రాథోడ్ సుభాష్ మాక్ టెస్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ విద్యార్థులకు సమయానికి భోజనం పెట్టాలని, మెనూ పాటించాలని సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగిస్తూ విద్యార్థులందరికి చదవడం, రాయడం వచ్చే విధంగా యాక్షన్‌ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను సంఆర్శించారు. అయన వెంట హెచ్ఎం సుభాష్ ఉన్నారు.

మహాసభలకు తరలిరావాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లో ఈనెల 17న నిర్వహించే రెండో ఏఎన్ఎంల ప్రథమ మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అన్నారు. శుక్రవారం మహాసభకు సంబంధించిన పోస్టర్లను రెండో ఏఎన్ఎంలతో కలిసి ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్‌మిషన్‌లో 17 ఏళ్లుగా రెండో ఏఎన్ఎంలుగా పని చేస్తున్న వారందరిని రెగ్యూలర్ చేయాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్న రెండో ఏఎన్ఎంల జీవితాల్లో మార్పు లేదన్నారు. గతంలో సమ్మె చేస్తే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేరవేరలేదన్నారు. 17న నిర్వహించే మహాసభలో భవిష్యత్ పోరాటాలపై చర్చించనున్నామని చెప్పారు. అనంతరం నూతనంగా డీఎంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకారించిన సీతారాంను మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. కార్యక్ర మంలో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, రెండో ఏఎన్ఎంల జిల్లా ప్రధానకార్యదర్శి పుణ్యవతి, జాయింట్ సెక్రటరీ భూదేవి, రెండో ఏఎన్ఎంలు వసంత, లక్ష్మి, మీర, గీత, యశోద, సత్తమ్మ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను కలిసిన లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీతారాంను లయన్స్‌క్లబ్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి నివారణ మార్గల పై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబేదీన్ యాహియా, కార్యదర్శి ఖాండ్రే విశాల్, డైరెక్టర్ పుల్లూరి శంకర్, జోనల్ చైర్మన్ నాంపల్లి శంకర్, సభ్యులు సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిర్వహించే బాలల హక్కుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో శుక్రవారం మహిళా, శిశు సంక్షేమశాఖలోని అన్ని విభాగాలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాలల హక్కుల వారోత్సవాలను సక్రమంగా నిర్వ హించాలని సూచించారు. సమావేశంలో డీసీపీవో మహేష్, డీహెచ్‌ఈడబ్ల్యు మిషన్ కో అర్డినేటర్ శారద, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ బాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

11న కంటి శస్త్ర చికిత్స శిబిరం

కౌటాల, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విజేత ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేత్ర శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాంకిడి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు .33/11 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారుల సహకరించాలని కోరారు.

కెరమెరి: మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రమేష్ తెలిపారు. 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

సీఐకి సీపీఐ నాయకుల సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ సీఐగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన బుద్దె రవిందర్‌ను శుక్రవారం సీపీఐ నాయకులు సన్మానించారు. కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బద్రీ సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బోగే ఉపేందర్, నాయకులు ఆత్మకూరి చిరంజీవి, దివాకర్ పాల్గొన్నారు

గ్రామాలకు టెలికాం సేవలు

- అధికారులు చర్యలు తీసుకోవాలి
- సమీక్షలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, నవం బరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రతీ గ్రామానికి టెలికాం సేవలు అందే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెలికాం సేవలు అందని గ్రామాలలో వెంటనే టవర్ నిర్మాణాలు పూర్తి చేసి సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, పీడీఎస్ బియ్యం, ఆసరా పెన్షన్, ఉపాధిహామీ కూలీల వేతనాలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో టెలకాం అధికారులు ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. టెలి తెలంగాణ టెలికాం సర్కిట్ జాయింట్ సీసీఏ, సీఎం మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ ఆవాస ప్రాంతాల్లో టీ ఫైబర్ ద్వారా సేవలు అందించే విదంగా చర్యలు తీసుకుంటా మని చెప్పారు. ప్రైవేటు నెట్‌వర్క్ సంస్థలు అయిన ఎయిర్ టెల్, జియో సంస్థల వారి సమన్వయంతో ప్రతి గ్రామంలో టెలికాం సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, తెలంగాణ టెలికాం సర్కిల్ జాయిం ట్ సీసీఏ, సీఎం సంపత్‌తో కలిసి బీఎస్ఎన్ఎల్ టి ఫైబర్, ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్‌ల ప్రతినిధులు, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

- లక్ష్యాలను సాధించాలి

ఆసిఫాబాద్‌రూరల్: సంపూర్ణత అభియాన్ లోని అంశాల లక్ష్యాలను సాధించాల ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టపట్ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠ శాలలో మౌలిక వసతులు కల్పించాలని, అంగన్‌వాడీ భవనాల మరమ్మతులు, భవనాల నిర్మాణాలు, పోషక ఆహారం అందజేత, బాలప్యాకింగ్ కేంద్రాలు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు, భూసార పరీక్షలు, వైద్య సేవలు, మహిళా గ్రూపులకు బ్యాంకు లింకేజీ లాంటి లక్ష్యాలను సాధించే విదంగా కృషి చేయాలని తెలిపారు. సంపూర్ణత అభియాన్ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించేందుకు త్వరలో కేంద్ర మంత్రి పర్యటించ నున్నందున తదనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అస్ప్రేషన్ జిల్లా కార్యక్రమం తిర్యాణి బ్లాక్ కార్యక్రమంకు సంబంధిత నివేదికలను రూపొందించి సమర్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, డీపీఓ భిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, ఈఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కౌటాల, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో హనుమంతు అన్నారు. మండలంలోని వీరవెల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈవో హనుమంతు సందర్శించారు .ఈ సందర్భంగా పిల్లల సామర్థ్యాలను పరిశీలించి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఎక్సమ్‌మాక్ టెస్ట్-04కు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కంబారి పాఠ శాలలో పిల్లల సమర్థ్యాలను పరిశీలించారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులు



పోటీల్లో రాణించిన జిల్లా క్రీడాకారులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్‌లో ఈ నెల 5 నుంచి 7 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. అథ్లెటిక్స్‌లో 12 బంగారు, 10 వెండి, ఐదు కాంస్య పథకాలతో బాలికల ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. ఖోఖో అండర్-14, అండర్-17 విభాగంలోనూ రాణించారు.. వాలీబాల్ అండర్-17లో విన్నర్‌గా నిలిచారు. టెన్నికాయిట్‌లో బాలుర విభాగంలో మొదటి స్థానం, బాలికల విభాగంలో ద్వితీయ స్థానం, క్యారమ్‌లో బాలబాలికలు రన్నర్‌గా, చెస్‌లో అండర్-17 విభాగంలో బాలికలు రన్నర్‌గా నిలిచినట్లు క్రీడాదికారిణి మీనారెడ్డి తెలిపారు. కీడాకారులను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవో చిరంజీవి, మంచిర్యాల క్రీడాధికారి జీవరత్నం తదితరులు అభినందించారు.

అర్హులను ఓటరుగా నమోదు చేయాలి



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సుదర్శన్‌రెడ్డి

కాగజ్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లోని కోసిని, ఓల్డుకాలనీలోని పలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఓటరు ఫారం 6 ద్వార దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఇతర తప్పుల సవరణ కోసం అందిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అలాగే మరణించిన వారి వివరాలు జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ఓటరు సవరణ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఉంటుదన్నారు. ఓటరు జాబితా సవరణ కోసం బూత్ స్థాయి అధికారులతో ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 1 వరకు ఇంటింటా సర్వే చేపట్టామని తెలిపారు. ఆయన వెంటకలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: గోలేటి సింగరేణి అతిథి గృహంలో శుక్రవారం రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్టోర్ అధికారి సుదర్శన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ కలిశారు. పూల మొక్కను అందజేశారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు.

కెరమెరి: మండలంలోని దేవాపూర్, తుమ్మగూడ, అనార్‌పల్లి పోలింగ్ కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బీఎల్‌ఓలకు పలు సూచనలు జారీ చేశారు. 18 సంవత్సరాల నిండిన యువకులను ఓటరుగా నమోదు చేయాలన్నారు. అలాగే మృతి చెందిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని తెలిపారు. అయన వెంట కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, తహసీల్దార్ దత్తు ప్రసాద్, డీటీ సంతోష్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): గత ఏడాఇ జిల్లాలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో సేవలు అందించిన వారికి రావల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని పలువురు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డికి శుక్రవరాం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆసిఫాబాద్‌లో నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి భోజన వసతి కల్పించిన వారికి రూ. 18 లక్షలు, వీడియో గ్రాఫర్స్‌కు రూ. 15 లక్షలు, పెట్రోల్, డిజిల్ పోసిన బంకు యాజమానికి రూ. 17 లక్షలు, కంప్యూటర్ దుకాణదారుడికి రూ. 13 లక్షలు, వాహనాలు ఏర్పాటు చేసిన వారికి రూ. 7.5 లక్షలు పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని అవేదన వ్యక్తం చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన సీఈవో త్వరలోనే పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సుదర్శన్, సలీం, వంశీ, గుండా సోను, తిరుపతి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

రెబ్బెన, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని సింగరేణి ఎస్ఓటు జీఎం రాజమల్లు అన్నారు. శుక్రవారం 91వ వార్షిక క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులు క్రీడల్లో తమ సత్తా చాటాలన్నారు. క్రీడల వల్ల శారీర దృడత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ పర్సన్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్, జనరల్ క్యాప్టెన్ చంద్రకుమార్‌పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



డీసీసీ అధ్యక్షుడికి కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఈసుగాం శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా శుక్రవరాం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిచారు. జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మసాదే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో నాయకులు వివిధ ఆలయాల్లో పూజలు చేశారు. మండలంలోని ఈసుగాం శివాలయంలో ఎమ్మెల్సీ పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, టీపీసీసీ మెంబర్ అర్షద్ హుస్సైన్ తదితరులు పాల్గొన్నారు. ఈసుగాం ఆలయ చైర్మన్ మైలారపు మురళీధర్ రావు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వార్ల తిరుపతి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగజ్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెనలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ కేక్ కట్ చేశారు. గోలేటి సీహెచ్‌పీలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిం చారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియాలోని వివిధ గనుల వద్ద కూడా బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నాయకులు నిర్వహించారు.

లింగాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకేందర్ తదిత రులు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనిల్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో, వసతి గృహ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

పెంచికలపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అబ్దుల్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంట్రాక్టు ఒకేషనల్ అధ్యాపకులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకిషన్‌రావ తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహిచారు. కార్యక్రమంలో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.